ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
19-01-2025
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 127 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## సీఎం సిద్దరామయ్యకు షాక్



జయభేరి, బెంగళూరు , జనవరి 18 :

మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (MUDA) ప్లాట్‌లను అక్రమంగా కేటాయించారనే ఆరోపణలపై మైసూర్‌కు చెందిన స్నేహమయి కృష్ణ, గంగరాజు ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తల పేరిట నమోదైన రూ.300 కోట్ల విలువైన 142 స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వయంగా ఈ విషయాన్ని ట్విట్టర్ ఎక్స్‌లో తెలియజేసింది.ముడా సైట్ కుంభకోణంపై ఈడీ అధికారులు విచారణ చేపట్టారు. స్థిరాస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్ల పేర్లపై రిజిస్టర్ అయ్యాయి. మైసూరుకు చెందిన గంగరాజు, స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు. 300 కోట్లు రూపాయల ఈడి కేసుకు సంబంధించి అందిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేసింది. విలువైన సొత్తును జప్తు చేశారు.

...మిగతాది 2 లో

## సింగపూర్‌లో సీఎం రేవంత్ టీమ్ బిజీ




తెలంగాణకు పెట్టుబడులను రప్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది సీఎం రేవంత్ టీమ్. రెండోరోజు అక్కడి పర్యవరణ, వాణిజ్య శాఖ మంత్రులతో సమావేశమైంది. పలు రంగాల్లో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాలు విస్తృత చర్చలు జరిపాయి.తొలిరోజు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ఐటీఈ క్యాంపస్‌ను సందర్శించింది సీఎం రేవంత్ టీమ్. అందుబాటులో ఉన్న వనరులను టెక్నాలజీ సాయంతో ఎలా అందిపుచ్చుకుంటున్నారో గమనించింది. ఆ తర్వాత అక్కడి భారతీయులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు ముఖ్యమంత్రి.

జయభేరి, హైదరాబాద్, జనవరి 18 :

తెలంగాణకు పెట్టుబడులను రప్పించడమే లక్ష్యంగా రెండోరోజు శనివారం ఆదేశ పర్యావరణ శాఖ, వాణిజ్యశాఖ మంత్రి గ్రేస్ ఫూ హైయెన్‌తో సమావేశమయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాకారం చేయడానికి తమవంతు సహకారం అందించాలని కోరింది. తెలంగాణ ఆహ్వానాన్ని సింగపూర్ ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, రివర్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, నీటి నిర్వహణ, తెలంగాణ సుస్థిరత ప్రణాళికలపై ఆసక్తి చూపింది. కొన్ని ప్రాజెక్టుల్లో ఇటు తెలంగాణ.. అటు సింగపూర్ ప్రభుత్వాలు కలిసి పని చేయనున్నాయి. దీనికి సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నాయి.మరోవైపు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అధికారులతో సహా ప్రతినిధి బృందం తెలంగాణలో పట్టణ ప్రణాళిక మరియు మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్లు, తయారీ, పర్యావరణం మరియు సుస్థిరత వంటి అనేక రంగాలలో పెట్టుబడి అవకాశాలను వివరించారు.సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో అడుగు ముందుకేసింది.

...మిగతాది 2 లో

## క్రికెట్ లో చిరంజీవి పెట్టుబడులు..?



జయభేరి, హైదరాబాద్, జనవరి 18:

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో ఇంటర్నేషనల్ లీగ్ టి20 మ్యాచ్ లు ఆసక్తికరంగా జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ లీగ్ లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తలుక్కున మెరిశారు. షార్జా స్టేడియంలో దుబాయ్ క్యాపిటల్స్ - షార్జా వారియర్స్ జట్ల మధ్య శుక్రవారం రాత్రి (జనవరి 17) జరిగిన మ్యాచ్ ని మెగాస్టార్ చిరంజీవి.. ఐసీసీ డైరెక్టర్ ముబాషిర్ ఉస్మాని, జిఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి తో కలిసి ఈ మ్యాచ్ ని తిలకించారు చిరంజీవి.వీరు మ్యాచ్ చూస్తున్న వీడియోని ఇంటర్నేషనల్ లీగ్ టి20 తన అధికారిక

...మిగతాది 2 లో


## రాయలసీమను రతనాలసీమ మార్చుస్తాం



జయభేరి, కడప , జనవరి 18:

మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడపలో శనివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. కడప జిల్లాలోని మైదుకూరులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం మైదుకూరులో జరిగిన సభ సాక్షిగా వైయస్ జగన్ పై చంద్రబాబు సంచలన కామెంట్స్ చేశారు.మైదుకూరులో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. తాను కూడా రాయలసీమ ప్రాంతానికి చెందిన వాడినేనని, తనకు రాయలసీమ సమస్యలపై పూర్తి అవగాహన ఉందంటూ చెప్పుకొచ్చారు. రాయలసీమను రతనాలసీమగా మార్చే బాధ్యత నాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తీసుకున్నారని, ఆ తర్వాత అదే పంథాను తాను కొనసాగిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్రంలో సాగు, త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా చేస్తానంటూ సీఎం హామీ ఇచ్చారు. గాలేరు, నగరి, హంద్రీనీవాకు పునాదులు వేసింది ఎన్టీఆర్ అన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని చంద్రబాబు తెలిపారు. కాంగ్రెస్ సహా మిగిలిన ఏ పార్టీలు కడపకు చేసిందేమీ లేదని, టీడీపీ హయాంలోని కడప జిల్లా అభివృద్ధి పథంలో నడిచిందంటూ చంద్రబాబు అన్నారు. మాటలు చెప్పి ఎక్కడ ఒక తట్ట మట్టి కూడా పోయకుండా ఐదేళ్లు వైసీపీ పరిపాలన సాగిందని, అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. రాబోయే ఎన్నికల్లో కడప జిల్లా క్లీన్ స్వీప్ కావాలంటూ కార్యకర్తలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యకర్తలు మరింత స్పీడ్ పెంచాలని, మొన్న ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చరిత్రను తిరగ రాశాయని చంద్రబాబు అన్నారు.నదుల

...మిగతాది 2 లో



2 లో

## ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశా

- ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు
- ఎన్‌టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి

## ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ రాహుల్‌గాంధీ



2 లో



2 లో

## ఎన్టీఆర్ తెలుగుజాతి గుండెల్లో శాశ్వతం

జయభేరి, హైదరాబాద్ జనవరి 18 :

దివంగత సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నందమూరి

## బడ్జెట్ కు వేళాయెరా...




2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలుగుజాతి గుండెల్లో శాశ్వతం

బాలకృష్ణ, రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళ్లు అర్పించారు. ఎన్టీఆర్ తెలుగుజాతి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు బాలకృష్ణ. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇస్తే.. అవార్డుకే వన్నె వస్తుందన్నారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు. నటుడిగా, నాయకుడిగా, సీఎంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈరోజు ఏపీ మంత్రి నారా లోకేష్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పంచనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. బసవతారకం ఆసుపత్రిలో నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ కు నివాళి అర్పించనున్నారు.తెలుగు వాడిని అని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలుగు జాతిని తీసుకువచ్చారు. ఎన్టీఆర్ చాలా మందిలో రాజకీయ ఆసక్తిని పెంచారు. ఆయన హయాంలో సాహసోపేతమైన పథకాలు ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ అందరి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారు. మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన వాటా కల్పించారు. మూడు రూపాయలకే కిలో బియ్యం ఘనత ఆయనదే. ఏ పాత్రలో నటించినా దానికి జీవం పోశారు అని అన్నారు బాలకృష్ణ. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో నివాళి అర్పించిన లక్ష్మీపార్వతి కన్నీటిపర్యంతం అయ్యారు. తనను టీడీపీ నాయకులు మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్టీఆర్ ఫ్యామిలీలో ఓ వ్యక్తినే కదా అని అన్నారు లక్ష్మీపార్వతి. ఆడవాళ్లను వేధించడం మంచిదా అని ఆమె ప్రశ్నించారు.

## సింగపూర్‌లో సీఎం టీమ్ బిజీ

తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఐటీపరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీ కండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి పరిశీలన చేస్తామని తెలిపారు.తొలిరోజు సింగపూర్ విదేశాంగ మంత్రితోపాటు ఐటీఈ గురించి ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీని ప్రభుత్వం నిర్మిస్తోంది. అక్కడ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.నైపుణ్యాల అభివృద్ధి శిక్షణలో పరస్పర సహకారంతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రతిపాదించారు. అందుకు ఐటీఈ సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈస్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

## రతనాలసీమ మార్చుస్తాం

అనుసంధానం కు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అప్పుడే కరువు రహిత రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందుతుందన్నారు. ఎన్నికల అనంతరం సీఎం హోదాలో చంద్రబాబు తొలిసారిగా మైదుకూరుకు రావడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా మైదుకూరుకు చేరుకున్నారు. అలాగే మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించి పలు హామీలను సైతం చంద్రబాబు సభ సాక్షిగా ప్రకటించారు

## క్రికెట్ లో చిరంజీవి పెట్టుబడులు..?

సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన దుబాయ్ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. దుబాయ్ క్యాపిటల్ బ్యాటర్లలో షై హోప్ (83*), రోవ్ మెన్ పావెల్ (28), సికిందర్ రజా (27), బ్రాండన్ మెక్కలన్ (22) పరుగులతో రాణించారు. షార్జా బౌలర్లలో టీమ్ సౌథి 2 వికెట్లు పడగొట్టగా.. మిల్లె, ఆదిల్ రషీద్, కరీమ్ తలో వికెట్ సాధించారు.అనంతరం 202 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన షార్జా టీమ్ 18.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షార్జా బ్యాటర్ అవిష్కా ఫెర్నాండో 6 ఫోర్లు, 8 సిక్సర్లతో 81 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ తో జట్టును గట్టెక్కించాడు. ఇక దుబాయ్ క్యాపిటల్స్ బౌలర్లలో దుష్మంత చమీరా ఒక్కడే మూడు వికెట్లు తీసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. అసలు విషయం ఏంటంటే.. మెగాస్టార్ చిరంజీవి ఈ మ్యాచ్ చూసేందుకు షార్జా వెళ్లలేదట.చిరంజీవి ఒక సినీ పరిశ్రమలోనే కాకుండా వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టిన గొప్ప వ్యాపారవేత్తగా కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. హైదరాబాద్ లో అత్యంత ఖరీదైన ప్రాపర్టీల లో పెట్టుబడులు పెట్టారు చిరంజీవి. అలాగే ఊటీలో కూడా ఓ విలాసవంతమైన స్థలాన్ని కొనుగోలు చేశారు. అలాగే పలు రంగాలలో కూడా భారీగా పెట్టుబడులు పెట్టిన చిరంజీవి దృష్టి ఇప్పుడు క్రికెట్ పై పడిందట.చిరు క్రికెట్ లో పెట్టుబడులు పెట్టబోతున్నారని సమాచారం. అయితే ఈ విషయాన్ని ఓ అపరా చాణక్యుడుతో చర్చించారట. ఆయన ఎవరో కాదు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాని, జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి. ఈయన గురించి మీకు తెలిసే ఉంటుంది. ప్రతి సంవత్సరం ఐపీఎల్ వేలంలో తనదైన టాలెంట్ తో కీలక ఆటగాళ్లను తక్కువ ధరకే సొంతం చేసుకుంటూ ఉంటాడు. ఈ మాస్టర్ మైండ్ తనకు పోటీగా వచ్చిన వేరే ఫ్రాంచైజీల ఓనర్లను ట్రాప్ లో పడేసి, బిడ్ ని భారీగా పెంచుతూ హైలెట్ గా నిలుస్తుంటాడు. అయితే షార్జా స్టేడియంలో క్రికెట్ లో పెట్టుబడులు పెట్టే అంశంపై చిరంజీవి ఈయనతో చర్చించారట. ఈ ఏడాది జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టి20 లో చిరు పెట్టుబడులు పెట్టబోతున్నారని సమాచారం.

## సీఎం సిద్ధరామయ్యకు షాక్

మీడియా ప్రకటన విడుదల చేసిన ఈడీ, సీఎం సిద్ధరామయ్య తదితరులపై కేసుకు సంబంధించి బెంగళూరు జోనల్ కార్యాలయంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 నిబంధనల ప్రకారం రూ. 142 స్థిరాస్తుల మార్కెట్ విలువ రూ.300 కోట్లు తాత్కాలికంగా జప్తు చేశారు. ఈ ఆస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న పలువురి పేర్లపై రిజిస్టర్ అయినట్లు పేర్కొంది.ఐపీసీ, 1860, అవినీతి నిరోధక చట్టం, 1988లోని వివిధ సెక్షన్ల కింద సీఎం సిద్ధరామయ్య తదితరులపై లోకాయుక్త పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ముడా స్వాధీనం చేసుకున్న 3 ఎకరాల 16 గుంట భూమికి బదులుగా ఆయన భార్య బి.ఎం. పార్వతి పేరు మీద ఉన్న 14 ప్లాట్లకు పరిహారం ఇప్పించేందుకు సిద్ధరామయ్య తన రాజకీయ ప్రభావాన్ని ఉపయోగించారని ఆరోపించారు.ఈ భూమిని తొలుత రూ.3,24,700కు ముడా స్వాధీనం చేసుకుంది. 14 ప్లాట్ల విస్తీర్ణంలో పరిహారం రూ. 56 కోట్ల విలువ. బి.ఎం. పార్వతి, ముడా మాజీ కమిషనర్ డి.బి. నటేష్ కీలక పాత్ర పోషించారు. విచారణ సమయంలో B.M. పార్వతికి కేటాయించిన 14 ప్లాట్లు కాకుండా ముడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పరిహారంగా పెద్దఎత్తున ప్లాట్లను అక్రమంగా కట్టబెట్టినట్లు వెల్లడైంది. ఈ ప్లాట్లను భారీ లాభంతో విక్రయించి లెక్కలేనన్ని డబ్బు సంపాదించారు. ఈ విధంగా సంపాదించిన లాభాలు చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం జరిగిందని కేసు నమోదైంది. చట్టబద్ధమైన మూలాల నుండి పొందినట్లు చూపారు.బినామీలు, ప్రభావవంతమైన వ్యక్తుల నకిలీ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరిట ప్లాట్లు కేటాయించినట్లు వెల్లడైంది. అప్పటి ముడా చైర్మన్, ముడా కమిషనర్‌కు స్థిరాస్తులు, నగదు రూపంలో ముడా ప్లాట్లు తదితరాల రూపంలో అక్రమంగా చెల్లింపులు చేసినట్లు ఆధారాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. అలా పొందిన అక్రమ పారితోషికం మరింత అక్రమంగా బదిలీ చేయడం జరిగింది. ఇది చట్టబద్ధమైన మూలాల నుండి పొందినట్లు చూపారు. ముడా మాజీ కమిషనర్ జి.టి. దినేష్ కుమార్ బంధువుల పేరిట ఆస్తులు, విలాసవంతమైన వాహనాలు తదితరాలను కొనుగోలు చేసేందుకు సహకార సంఘం ద్వారా నిధులు బదిలీ చేసినట్లు తెలిసింది.ముడా కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ. 300 కోట్లు. 142 విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు. తన పోరాటానికి మరో విజయం దక్కింది అంటూ స్నేహమయికృష్ణ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లో ఓ పోస్ట్‌ను పంచుకున్నారు.

# మూడుముళ్ల బంధంలో నలుగుతున్న బాల్యం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాల్య వివాహాలను ఆపగలుగుతున్నాయ!?
- భేటీ బచావో అన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశలు గల్లంతేన!?
- తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల లో బాల్య వివాహాల శాతం ఎక్కువ ఎందుకు !?
- బాల్య వివాహాలు తప్పు అని తెలిసిన తల్లిదండ్రులు ఆ తప్పును చేస్తూ బాధ్యతను తమ భుజాల నుంచి తీసేసుకుంటున్నారు.. దీనివలన ఆ బాలిక యొక్క భవిష్యత్తు పూర్తిగా నరకప్రాయమై మూడుముళ్ల బంధం లో నలిగిపోతున్న మగువ జీవితాన్ని ఎవరు మార్చగలరు!? అనే విభిన్నమైన విషయాలపై "జయభేరి" దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ!



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

✍ జయభేరి, హైదరాబాద్ :

సామాజిక ముప్పుగా మారుతున్న బాల బాలికల వివాహాలు రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్నాయి. ఏండ్లు గడిచిన బాలిక సంరక్షణ సంక్షేమ పథకాలు స్వచ్ఛంద సంస్థలు ఎన్ని ఉన్న బాల్య వివాహాలను ఆపలేకపోతున్నారు. యూనిసెఫ్ నివేదిక అనేక విషయాలను బట్టబయలు చేసింది. తెలంగాణలో పరిస్థితి దారుణంగా మారిపోతుంది. బాల్య వివాహాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నట్టుగా యూనిసెఫ్ నివేదికలో తేల్చి చెప్పింది. 20 సంవత్సరాల లో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయని యూనిసెఫ్ 2023 స్టడీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ ఫ్యామిలీ సర్వే ప్రకారం గా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాదు 18 జిల్లాలలో 2019 లెక్కల ప్రకారంగా 23. 3% నమోదయింది. తెలంగాణ రాష్ట్రంలో 18 జిల్లాలు అనగా వికారాబాద్ ఖమ్మం గద్వాల్ నాగర్కర్నూల్ ఇలా చెప్పుకుంటూ పోతే 18 జిల్లాలు ఎక్కువగా వికారాబాద్ జిల్లాలో అలాగే నల్లగొండ జిల్లాలో 100% బాల్యవివాహాలు జరుగుతున్నట్టుగా నివేదికలు వెల్లడించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి నిమిషానికి 28 పెళ్లిళ్లు అవుతున్నాయని 2025 2026 మినిస్ట్రీస్ సర్వే ప్రకారం గా తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాల సంఖ్య పెరుగుతూ పోతుంది. 2025, 26 వరకు 44.7 పర్సెంట్ 2019 నుంచి 2021 వరకు 23.3 శాతానికి తెలంగాణలో పెరిగిందని తేల్చి చెప్పింది. ఇలా ఎక్కువగా బాల్యవివాహాలు పెరగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవి ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు అమలు అయినప్పటికీ వాటిని ఆసరాగా తీసుకొని తల్లిదండ్రుల పద్ధతుల్లో మార్పు రాకపోవడం ఇప్పుడు ఈ విషయం కొరకరాని కొయ్యగా మారిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో షాదీ ముబారక్ అనే సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చి 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లకి పెళ్లి చేస్తే లక్ష రూపాయలను అందించిన రాష్ట్ర ప్రభుత్వం కొంతవరకు బాల్యవివాహాలను తగ్గించాలని యోచన చేసినప్పటికీ, ఆడపిల్లలు గల తల్లిదండ్రులు ఎలాగైనా అమ్మాయి పెళ్లి చేయాలని ఆధార్ కార్డు పై ఆడపిల్ల యొక్క పుట్టిన తేదీని కూడా మార్చేసి పెళ్లిళ్లు చేసిన దాఖలు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ ఎంతవరకు ప్రజలకు అందుతున్నాయి అనే విషయం ఏ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయడం లేదు. ఐ సి పి ఎస్ యూనిట్ ప్రకారం బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు అక్కడికి అధికారులు వెళ్లి చేసుకోవద్దు అని మందలిస్తున్నారే కానీ ఆ తర్వాత జరిగే పరిణామాలను వాళ్లు పరిగణలోకి తీసుకోకపోవడం ఈ విషయం సమస్యాత్మకంగా మారిపోవడానికి అనువుగా మారింది. కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడడం ద్వారా తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా నల్లగొండ దేవరకొండ, మల్లేపల్లి ఆలియా, డిండి, జగిత్యాల కామారెడ్డి జిల్లాల్లో యూనిసెఫ్ చేసిన నివేదిక ప్రకారంగా దాదాపు ఇక్కడ బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తేల్చింది. 2006 బాల్య వివాహ నిరోధక చట్ట ప్రకారంగా తెలిపిన ప్రకారంగా జిల్లా వెల్ఫేర్ పరిధిలో బాల్య వివాహాలు జరుగుతున్నది తెలుసుకొని అక్కడికి వెళ్లి అధికారులు వాళ్లతో చేతివ్రత రాయించుకొని చేయకూడదు అని చెప్పి వదిలేసిన తర్వాత మళ్లీ ఆ అమ్మాయి వివాహం జరుగుతుందా లేదా అనే విషయాలు ఫాలో లేకపోవడం చెప్పినా కూడా బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులకు చట్టపరంగా శిక్ష పడుతుంది అనే అవగాహన లేకపోవడం వాళ్ళవివాహాలు ప్రోత్సహించడానికి అవకాశం గా మారుతున్నాయి. బాల్య వివాహాలను నిరోధించాలంటే ఏం చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా బాల్య వివాహాలను నిరోధించాలి అని అంటే కచ్చితంగా చదువు అనేది చాలా ముఖ్యమైన విషయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం సరైన సదుపాయాలు కల్పించకపోవడం ఎందుకు ప్రధాన కారణం. ఆడపిల్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసిన అవగాహన జరిపిన చట్టపరమైన శిక్షలు ఎదుర్కోక తప్పదు అనే భయాన్ని కచ్చితంగా కల్పించాలి. ఒక రకంగా మైనర్ ఆడపిల్లలకు పెళ్లి చేయాలంటే భయం ఉండేలా పోలీసు వారి సహాయ సహకారాలు కూడా తీసుకునే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాల్య వివాహాలు జరిగిన ఆడపిల్లకు ఇష్టం లేకపోతే అది ఫోక్సు చట్టం కిందికి వస్తుంది అనే విషయాన్ని ప్రజలకు తల్లిదండ్రులకు ఆడపిల్లలకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. మరి ముఖ్యంగా 2020రెండు నుంచి 24 వరకు యూనిసెఫ్ నివేదిక ప్రకారంగా రానున్న భవిష్యత్తులో ఆడపిల్లల పరిస్థితి ప్రమాదకర స్థాయికి మారిపోవడం ఖచ్చితమని తేల్చి చెప్పింది. అంతేకాకుండా ఆడపిల్లలు అని తెలిసిన గర్భంలోనే వారిని తీసివేసే విధానం లేకపోయినప్పటికీ అక్కడక్కడ ఈ తంతు చాటుమాటుగా జరుగుతూనే ఉంది.

సాధారణ గ్రామాల్లో ప్రజల జీవన విధానాన్ని బట్టి పదవ తరగతి చదివిన ఆడపిల్లకి కచ్చితంగా పెళ్లి చేసి ఒక అయ్య ఇంటికి పంపియాలని ఆలోచన ఆడపిల్లల తల్లిదండ్రులు ఉంటుంది దానిని ఎవరూ మార్చలేకపోతున్నారు. ఒకవేళ ఆడపిల్ల ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రభుత్వం ఆడపిల్లకి సరైన హాస్టల్ లు కల్పించకపోవడం బాత్రూంలో విషయంలో అనేక సమస్యలు తలెత్తడం ఇలా సమస్యల వలయంగా ఉన్నత విద్య విషయంలో తలెత్తడంపై ఆడపిల్లల తల్లిదండ్రులు పదవ తరగతి చదివిన అమ్మాయికి పెళ్లి చేసే కార్యక్రమాన్ని ముందర వేసుకుంటున్నారు. ఉన్నత చదువులు చదవాలంటే వారికి సెక్యూరిటీ విషయంలో తల్లిదండ్రులు చాలా ఆందోళన పరిస్థితి ఏర్పడడం అవగాహన లేకపోవడం వలన అప్పు చేసిన సరే ఒక బాధ్యత తీర్చుకోవాలని మైనర్ బాలికలకు వివాహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివలన శారీరక మానసిక సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ఎం ఎం ఎఫ్ హెచ్ స్టడీ ప్రకారంగా 20 సంవత్సరాల లోపు పిల్లలను పరీక్షిస్తే 100 మంది 96% మేము సంతోషంగా లేము నచ్చినట్టుగా బతకడం లేదు అని కన్నీటి పర్యంతమైనట్టు స్వచ్ఛంద సంస్థలు చేసిన సర్వేల్లో తేటతెల్లమవుతుంది. ఇక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువగా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు ఐసిపి నివేదిక చేసిన సర్వేలో దేశంలో మొత్తానికి ఇండియా చైల్డ్ ప్రొడక్షన్ జరిపిన సర్వేల ప్రకారంగా 10 లక్షల బాల్య వివాహాలు 60% 250 జిల్లాలో జరిగినట్టుగా తెలిపింది. దేశంలో పశ్చిమబెంగాల్ బెంగ ఝార్ఖండ్ ఏపీ తెలంగాణ ఇలాంటి ప్రదేశాల్లో ఎన్జీవో జరిపిన గ్రౌండ్ రిపోర్ట్ లో 20 సంవత్సరాల నుంచి దాదాపు రెండు లక్షల బాల్య వివాహాలను ఆపగలిగామనే విషయాలను వివరించింది. ఇక పంజాబ్ అరుణాచల్ ప్రదేశ్ తమిళనాడు కేరళలో అది తక్కువగా బాంధ్య వివాహాలైనట్టుగా తేల్చింది. ఎందుకంటే ఇక్కడ అవగాహన చదువు కోఆర్డినేషన్ ప్రభుత్వ అధికారుల సమన్వయం గ్రామస్థాయి మండల స్థాయి అధికారుల సమన్వయం మహిళా సంఘాల సహకారం లీగల్ ఆక్షన్ సహకారంతో బాల్య వివాహాలను ఆపగలిగించినట్లు తేల్చింది.

బాల్య వివాహాలు జరిగిన తర్వాత అవి చట్టపరంగా చెందుతాయా? చెల్లవా!?

బాల్య వివాహాలు జరిగినప్పటికీ అమ్మాయి ఇష్టం లేని బాల్య వివాహం జరిగిన అది చట్ట పరంగా ఫోక్సు చట్ట ప్రకారం శిక్ష పడక తప్పదు. ఒకవేళ అమ్మాయి ఇష్టం ఉంటే బాల్య వివాహం చట్ట ప్రకారంగా చెల్లుతుంది. ఇది పూర్తిగా వారి తల్లిదండ్రుల యొక్క మానసిక పరిస్థితిని బట్టి నడుచుకోవాల్సి ఉంటుంది. ఇది తప్పు అని తెలిసిన ఇబ్బందులు ఎదుర్కొంటాము అని గుర్తించిన సమాజంలో అతి ప్రభుత్వము ఇటు ప్రజలు ఎవరూ పట్టించుకోకపోవడం బాల్య వివాహాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణంగా మారుతుంది. అమ్మాయి పెళ్లి చేసి మన ఇంటి నుంచి పంపిస్తే అత్తగారిల్లు అన్ని చూసుకుంటుంది చదివించుకుంటే చదివించుకుంటారు అన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు అప్పు చేసి మరి తమ పిల్లల జీవితాలను బలి పెడుతున్నారు.

చట్టాల అమలుకు కఠినంగా ఉండేలా ఒక కొత్తమార్గాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాల్య వివాహాల నిరోధక చట్టం విషయంలో 2022 23 జస్ట్ లైఫ్ ఫర్ చిల్డ్రన్ అనే సంస్థ చేసిన సర్వేలో 450 జిల్లాలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. బాల్య వివాహాలను నిరోధించాలి అనే విషయంలో భవన్ రివ్యూ అనే రచయిత వెన్ చైల్డ్ హావ్ చిల్డ్రన్ అనే పుస్తకాన్ని రచించి బాల్య వివాహాలను అరికట్టే విధంగా కొన్ని విషయాలను వెల్లడించారు. ఇక గౌరవ సుప్రీం కోర్టు కూడా సిసి ఒకటి రెండు మూడు నాలుగు 2024 ప్రకారంగా ఒక తీర్పును 15 అక్టోబర్ 2024లో జడ్జిమెంట్ ఇచ్చింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల్యవివాహాలను నిరోధించడానికి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని ప్రతి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ను నియమించి బాల్య వివాహాలను నిరోధించడానికి అలాంటి పనులే ఆ స్పెషల్ ఆఫీసర్ కి అప్పజెప్పాలని సూచించింది. అంతేకాకుండా ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అన్ని డిపార్టుమెంటుతో కలిసి బాల్యవివాహాలను నిరోధించే విషయంలో సమన్వయం చేసుకొని పనిచేయాలని సుప్రీం తేల్చి చెప్పింది. ఉదాహరణకు పల్స్ పోలియో ఎలా మనం ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేస్తున్నాము అలాగే బాల్య వివాహాలను జరిపించకూడదు అనే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మండల జిల్లా తాలూకా గ్రామస్థాయి పంచాయతీ అధికారుల సమన్వయంతో అలాగే మహిళా మండలి స్వచ్ఛంద సంస్థలు వీరందరి సహకారాలతో పోలీసు అధికారుల సమన్వయంతో బాల్య వివాహాలను అరికట్టాలని సుప్రీం జడ్జిమెంట్ ఇచ్చింది. మొత్తానికి సుప్రీం ఎంత జడ్జిమెంట్ ఇచ్చినా ఆడపిల్లల గల తల్లిదండ్రులు పదవ తరగతి చదివిన ఆడపిల్లకు ఎలాగైనా పెళ్లి చేయాలనే ఆలోచనను మన్పించగలిగితే మనదేశంలోనే మన రాష్ట్రంలోనే మన ఇంట్లోనే ఆ పని మొదలెడితే బాల్య వివాహాలను అరికట్టడానికి దారి సుగమం అవుతుంది.

## ఎన్టీఆర్ ఆనందం, ఆరోగ్యం కోసం సేవ చేశా

- ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు
- ఎన్టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 18 :

లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళులర్పించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

## బడ్జెట్ కు వేళాయెరా...

✍ జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 18:

కేంద్రం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది. గతేడాది పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రెండుసార్లు మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టింది. బడ్జెట్ అనేది ఒక వ్యయం, ఆదాయం, ఖర్చులను నియంత్రించడానికి లేదా నిర్వహించడానికి రూపొందించిన ఆర్థిక ప్రణాళిక. ఇది వ్యక్తిగత, కుటుంబ, కంపెనీ లేదా ప్రభుత్వ స్థాయిలో కూడా ఉండవచ్చు. బడ్జెట్ ద్వారా మనం నిర్దిష్టమైన కాలపరిమితిలో ఏ విధంగా డబ్బు గడించాలో, ఖర్చు చేయాలో, పొదుపు చేయాలో నిర్ణయిస్తాం. దేశ ఆదాయ వ్యయాలు, పెట్టుబడులు, పొదుపు తదితర అంశాలకు సంబంధించి కేంద్రం ఏటా బడ్జెట్ ప్రవేశపెడుతుంది. పార్లమెంట్ ఆమోదం మేరకు ధరల పెంపు, తగ్గుదల, పన్నుల విధింపు, ఉపశమనం వంటి అంశాలను ఇందులో పొందుపరుస్తుంది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పార్లమెంటు) లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. గతంలో మార్చిలో బడ్జెట్ ప్రవేశపెట్టేవారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచి ఫిబ్రవరి 1న బడ్జెట్ పెడుతున్నారు. ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తోంది.2025-26 వార్షిక బడ్జెట్‌కు సంబంధించిన పార్లమెంటు సమావేశాలను నిర్వహించే తేదీలను కేంద్రం ఖరారు చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరుగుతాయి. జనవరి 31న రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు.ఈ బడ్జెట్ సమావేశాల్లో ఢిల్లీకి సంబంధించిన ఊసు ఉండదు. ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడాదని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పేరు కూడా ఎత్తే అవకాశం లేదు. ఈ ఏడాది చివరలో బిహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ బడ్జెట్‌తో బిహార్‌కు వరాలు ఉంటాయని బీజేపీ మిత్ర పక్షాలు జేడీయూ, లోక్ జనశక్తి(రామ్ విలాస్) పార్టీలు ఆశిస్తున్నాయి.ఇక బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులకు ఈసారి శుభవార్త ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇన్‌కమ్‌ట్యాక్స్‌పరిమితి పరిధిని కూడా కేంద్రం పెంచుతుందన్న కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం రూ.7 లక్షలుగా ఉన్న ఆదాయ పరిమితిని రూ.9 లక్షలకు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ రాహుల్‌గాంధీ

✍ జయభేరి, పాట్నా, జనవరి 18 :

దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన "సంవిధాన్ సురక్ష సమ్మేళన్" కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది." అని రాహుల్ పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

# మహిళలను అన్ని రంగాలల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

- శాయంపేటలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పెద్దకోడెపాకలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, ఆహార భద్రత సర్వే పని తీరును పరిశీలించిన ఎమ్మెల్యే
- గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే




**జయభేరి, శాయంపేట :**

మహిళలను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్(NAC)సహకారంతో ప్రజ్వల్ సంఘం శాయంపేట వారి నిర్వహణలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు.మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసారు.



**ఎంపీడీవో, అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పెద్దకోడెపాక గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు.జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.అంతకుముందు గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించి సర్వే జరుగుతున్న విషయం ముందస్తు సమాచారం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడున్న ఎంపీడీవో ఇతర అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఎందుకు ఇవ్వలేదని అడగ్గా, పొంతన లేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఎంపీడీవో పని తీరు సరిగా లేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, ఏఎంసి వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఐఐసీటీ డైరెక్టర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, IICT డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో వారి కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రధానంగా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారిలో ఇరువైపులా ఐఐసిటి ఇన్స్టిట్యూట్, ఐఐసిటి క్వార్టర్స్ ప్రహరీ గోడల వల్ల ప్రధాన రోడ్డు ఇక్కడికి రాగానే బాటల్ నెక్ గా మారి ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డైరెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఇదే విషయమై సంబంధిత అధికారుల నుండి క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు వెడల్పు చేసేలా చూడాలని డైరెక్టర్ ను కోరడమైనది. IICT డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నుండి ఒక లెటర్ ఇవ్వమని కోరగా లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

- ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన నేతలు
- తెలుగు వారి కీర్తిని నలు దిక్కుల చాటి చెప్పిన నేత ఎన్టీఆర్ - కొక్కొండ నర్సిములు



**జయభేరి, జనవరి 18:**

కొల్తూర్ గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి నీ నిర్వహించారు, కొక్కొండ నర్సిములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో ధ్రువ తారగా వెలుగొంది తెలుగు వారి కీర్తిని నలుదిక్కుల వ్యాప్తి చేసిన మహానేత ఎన్టీ ఆర్ అని వారు కొనియాడారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి తెలుగింటి ఆడపడుచులకు అన్నగా, రైతులకు అండగా పేదల పాలిట పెన్నిధిగా ఎన్టీఆర్ నిలిచిపోయారని అన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శప్రాయం అని, ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడుచుకుని అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నవీన్ చారి,వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు, నవీన్, మధు, యాదగిరి, సత్యనారాయణ, ఈశ్వర్, జి. రమేష్ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోతలు లేకుండా రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాలి

- సాకులు చూపి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సరికాదు
- గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, జనవరి 18 :**

అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్లలో కేవలం 30% మందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల,ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం చేతలు గడప దాటని తీరుగానే ఉన్నాయన్నారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినప్పటికీ లక్షలాది మంది అప్లయ్ చేసుకోగా గ్రామ సభల్లో ప్రదర్శించాలని అప్లయ్ చేసిన దరఖాస్తు దారుల్లో 3040% మందిని కూడా లబ్ధిదారులుగా గుర్తించలేదని అన్నారు. గ్రామ సభల్లో అర్హులను గుర్తిస్తామని చెప్పిన ప్రభుత్వం కొంతమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి గ్రామాలకు పంపడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏ ప్రాతిపాధికన రేషన్ కార్డుల లబ్ధిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదన్నారు. ప్రభుత్వం కేవలం కొద్దిమందికే సంక్షేమ పథకాలను అందించి పథకాలు అందరికీ ఇచ్చేశాం అనే పద్ధతిలో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం,జీరో కరెంట్ బిల్లుల విషయంలో, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ విషయంలో,ఇందిరమ్మ భరోసాలో ఉపాధి కూలీల విషయంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ విషయంలో సగం మందికి కూడా మాఫీ చేయకుండానే మాఫీ జరిగిపోయిందని చెప్పడం, అర గ్యారంటీని ఆమలు చేసి ఆరు గ్యారంటీలు ఆమలు చేశామని అబద్ధాలు ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయిందాన్నారు. గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి మిగితా లబ్ధిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా సాకులు చూపకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్ధిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పెండింగ్ లో ఉన్న పనులకు ప్రణాళికలు సిద్ధం

- అభివృద్ధి పనులకు పనులను ప్రారంభించిన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి రామంతపూర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో రూపాయలు 40 లక్షల నిధులతో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను, ప్రగతి నగర్ లో నిరూపయోగంగా వున్నా స్థలన్నీ పార్క్ గా అభివృద్ధి చేసి ప్రారంభించారు. అనంత కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రామంతపూర్ డివిజన్లో 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని త్వరలోనే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజెపి అధ్యక్షులు బండారు వెంకట్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు ,బిజెపి ప్రధాన కార్యదర్శులు సంకురి కుమార్ స్వామి, నారాయణ దాసు, పడిగం నగేష్, ప్రగతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ. కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారులు బి. వెంకట్ రెడ్డి, కోశాధికారి మురళీధర్, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు వెంకటేశ్వరరావు, రాజగోపాల్, శ్రీకాంత్, ప్రభాకర్ యాదవ్, పరమేశ్వర్, వెంకట్ రెడ్డి, సత్యం, సాగర్, గంగాధర్, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, చిన్నబాబు, ఇంద్రసేనారెడ్డి, శాంతి నగర్ వాసులు నరసయ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



**జయభేరి, జనవరి 18 :**

మజీద్ పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా వారికి నిధులు మంజూరు కాగా 52500 రూపాయల చెక్కును మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి శంకరమ్మ కుమారుడు భిక్షపతి గౌడ్ కు అందచేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు ఒక వరం లాంటిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. దీనిని అర్హులైన వారు వినియోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు అబ్బగౌనీ శ్రీకాంత్ గౌడ్, అబ్బాగౌని వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్

- ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్

**జయభేరి, పరవాడ:**



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్రస్వచ్ఛ దివాస్ కార్యక్రమం శనివారం పరవాడలో మొదలు పెట్టారు. దీనికి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమంను మొదలుపెట్టారు.ఆయన ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతినెలా 3వ శనివారం క్రమం తప్పకుండా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరి సహకారం, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. గతంలో గ్రామాల్లో చాలా పరిశుభ్రమైన గాలి, వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగదల కారణంగా చెత్తపెరిగి ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు.

మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలనే మంచి ఆలోచన అందరిలో ప్రేరేపితం కావాలన్నారు. గ్రామాలలో ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు రోడ్లపై, ముఖ్యకూడళ్లలో చెత్తవేయకుండా నియంత్రించడంలోకూడా ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు.

ఇందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛసేవకులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా పారిశుధ్య నిర్వహణపై పంచాయితీల్లో ప్రజలు తెలియజేసే సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఈవోఆర్డీ ధర్మారావు, పంచాయతి సెక్రటరీ అచ్యుతరావు,పంచాయతి సిబ్బంది, మండల సచివాలయ సిబ్బంది,డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ఐక్యతను చటాండి

- ధర్మజాగృతి మహాసభను విజయవంతం చేయండి
- బీజేపీ గజ్వేల్ మండల నాయకులు బారు అరవింద్,
- గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు నాయిని సందీప్, సోమేశ్వరు పంతులు



**జయభేరి, గజ్వేల్, జనవరి 18 :**

నా దేశం నాధర్మం సనాతన బోర్డే మన లక్ష్యంగా జనవరి 19న ధర్మజాగృతి మహాసభను అన్ని హిందూ ధార్మిక సంఘాల ఆద్వర్యంలో జరగబోయే సనాతన హిందూర్మజాగృతి సేవా సంస్థ చేపడుతున్న ఇట్టి ధర్మజాగృతి మహాసభకు చిన్న, పెద్ద,యువతి,యువకులు,హిందూ బందువులందరూ కదలి రావాలని మీతో పాటు మరో ముగ్గురిని తీసుకొని వచ్చి మన హైందవ ఐక్యతను చాటాలని తెలియజేశారు.

## రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయండి

- విహెచ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, కుకునూరుపల్లి :**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావును శనివారం కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి కమాన్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో హనుమంతరావు ముచ్చటించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా ముందుకు తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేయాలని హనుమంతరావు సూచించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమంతరావును కలిసిన వారిలో శ్రీనివాసరెడ్డితో పాటు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, ప్రసాద్ గౌడ్, షాబుద్దీన్, సత్యనారాయణ గౌడ్, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రెడీ అవుతున్న ఇస్రో బాహుబలి

✍ జయభేరి, బెంగళూరు, జనవరి 18:



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తక్కువ కాలంలో అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగాలను సక్సెస్ చేసి అగ్రదేశాల సరసన నిలబడగలిగింది. ఒకప్పుడు స్పేస్ లో అద్భుతాలు చేయడం అంటే రెండు మూడు దేశాలకు మాత్రమే పరిమితం. అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలకు మాత్రమే సాధ్యమైన అనేక ప్రయోగాలను ఇప్పుడు ఇస్రో చేసి చూపిస్తోంది. నాలుగు దశాబ్దాల క్రితం అంతరిక్ష ప్రయోగాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన భారత్‌ను చూసి చాలా దేశాలు అవహేళన చేశాయి. అలాంటి దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కీలకమైన ప్రయోగాలను సొంతంగా భారత్ సక్సెస్ చేసి ప్రపంచానికి చాటింది. మ్యాన్ మిషన్ కు సిద్ధమైన ఇస్రో అందుకోసం సొంతంగా భారీ లంచ్ ప్యాడ్ ను సిద్ధం చేస్తోంది. బాహుబలి లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో కొత్తగా నిర్మిస్తుంది. ఈ లంచ్ ప్యాడ్ గురించి ఇటీవల పలు ఆసక్తికర వివరాలను వెల్లడించింది.కేంద్రం ఇందుకోసం ఇప్పటికే నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. రూ.3,985 కోట్లను మూడో లాంచ్ ప్యాడ్ కోసం ఆమోదం తెలిపింది.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఇప్పటికే రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి లాంచ్ ప్యాడ్ 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయగా రెండో లాంచ్ ప్యాడ్ 20 ఏళ్ల క్రితం నిర్మించింది ఇస్రో. అయితే భారత్ భవిష్యత్తులో చేపట్టనున్న కీలక ప్రయోగాలకు ఇప్పుడు ఉన్న లాంచ్ ప్యాడ్‌లకు మించిన కెపాసిటీతో కూడిన లాంచ్ ప్యాడ్ అవసరం ఉంది. ప్రస్తుతం ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్ల ద్వారా రెండు నుంచి నాలుగు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి పంపగలిగే సామర్థ్యం ఉంది. ఇస్రో త్వరలో చేపట్టనున్న మ్యాన్ మిషన్ గగన్యాన్ ప్రాజెక్టు కోసం భారీ రాకెట్ ద్వారా వ్యోమ నౌకలను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అందుకోసం అత్యంత బరువైన మాడ్యూల్ ను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అలాగే 235 కి భారత్ అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు కూడా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040లో చంద్రుడిపై భారత్ చెందిన వ్యోమగాములు అడుగు పెట్టాలని లక్ష్యంగా ఉంది. అలాంటప్పుడు రాకెట్ బరువు కాకుండా రాకెట్ ద్వారా తీసుకెళ్లే మాడ్యూల్ దాదాపు 70 నుంచి 75 టన్నుల బరువు ఉన్న పేలోడ్ని సైతం అంతరిక్షంలోకి పంపే సామర్థ్యం గల రాకెట్లను తయారు చేయాల్సి ఉంటుంది.ఇలాంటి న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ఇస్రో రూపొందించాలన్నీ, ఇతర రాకెట్లను ప్రయోగించాలన్నా భారీగా లాంచ్ ప్యాడ్ సామర్థ్యం కూడా పెంచాల్సి ఉంటుంది. అలాగే అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి భూమి మీదకు వచ్చే స్పేస్ షటిల్ ల్యాండ్ అయ్యేందుకు ఒక రన్ వే కూడా అవసరం. ఆ రన్ వే కూడా నిర్మించేందుకు ఇస్రో ప్లాన్ చేసుకుంటుంది. తాజాగా నిర్మించనున్న మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోగాలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఒక్కో రాకెట్ తయారీ పూర్తయిన తర్వాత లాంచ్ ప్యాడ్ తీసుకువెళ్లి ప్రయోగం పూర్తి చేసేందుకు వారం నుంచి పది రోజులు సమయం పడుతుంది. ప్రస్తుతం రెండు లాంచ్ ప్యాడ్లు మాత్రమే ఉండగా మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే ప్రయోగాల సంఖ్య మరింత పెంచే అవకాశం ఉంటుంది. ఇస్రో ఇప్పటివరకు రూపొందించిన పీఎస్ఎల్వీ , జీఎస్ఎల్వి, మార్క్ 3 తరహా వాహక నౌకలు ఉండగా ఇటీవల ఎస్ఎస్ఎల్వి పేరుతో చిన్న తరహా రాకెట్లను రూపొందించి ప్రయోగం చేసింది. ఈ తరహా రాకెట్ల ప్రయోగం కోసం ప్రత్యేకంగా తమిళనాడులోని కులశేఖర పట్టణంలో లాంచ్ ప్యాడ్ ను ఏర్పాటు చేస్తోంది. అంటే ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగాల కోసం మొత్తం నాలుగు లాంచ్ ప్యాడ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఏడాదికి 10 నుంచి 15 వరకు మాత్రమే ఉన్న ఇస్రో చేపట్టే ప్రయోగాల భవిష్యత్తులో 100కు మించి ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



## రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్

✍ జయభేరి, గజ్వేల్, జనవరి 18 :


తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ రెఫ్రెషర్ కోర్స్ 16, 17 వ తేదీలలో మేడ్చల్ జిల్లా, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీ లో నిర్వహించడం జరిగింది. ఈ కోర్సుకి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున నలుగురిని ఎంపిక చేసి ఈ కోర్సుకు పంపించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలు జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి, వారికి రిప్రెషర్ కోర్సు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు వీరిని రెఫరీలుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ టెక్నికల్ రెఫరీస్ రిప్రెషర్ కోర్సు పూర్తి చేసిన గద్దెల రమేష్, సిహెచ్ మహేష్, కే.సంపత్ లను సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి. సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటర్ల శివకుమార్ అభినందించడం జరిగింది.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండి

✍ జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం జిల్లా టిడిపి అధ్యక్షులు, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొనీ మండల నాయకులు, కార్యకర్తల మధ్యన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో పేదవారికి దుప్పట్లు, పండ్లు అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, మాజీజడ్పీటీసీ పయిల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా, టిడిపి నాయకులు కన్నూరు వెంకటరమణ, చింతకాయల ముత్యాలు, పయిల రామచంద్రరావు,గండి లక్ష్మి, బొండా సన్నీ దేముడు, బొండా తాతరావు తదితరులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మా వ్యర్థాలను మంట పెట్టి కాలుష్యనికి కారణంగా ఉన్న వారిపై చర్యలు చేపట్టాలి



✍ జయభేరి, పరవాడ :

పరవాడ మండలం తాడి గ్రామంలో ఫార్మా వ్యర్థాలను గ్రామాన్ని అనుకొని శివాలయం దగ్గర కొండ ప్రాంతంలో ఫార్మా వ్యర్థాలను తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా ఫార్మా వ్యర్థాలను మండించడం వలన తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది దీనికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం వ్యర్థాలు మండిస్తున్న ప్రాంతాన్ని సిఐటియు గని శెట్టి సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు గల్లా భార్గవ్ పరిశీలించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ.. రాంకీ యాజమాన్యం చెక్పోస్టులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల వ్యర్థాలు ఆరుబయట గ్రామాలను ఆనుకొని వేసి మండిస్తున్నారని దీనివల్ల తీవ్ర కాలుష్యం వేద జలబడుతుందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు



✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకలు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఎన్టీఆర్ విగ్రహంకి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు కూడా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీని ఎటువంటి బేదాలు లేకుండా బలోపేతం చేయాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెన్నెల ఏకుల అప్పారావు,మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, ఇందుల కొండల రావు, గొర్లె శ్రీనివాసరావు, బొడ్డుపల్లి అప్పారావు, మేడిశెట్టి బాలాజీ నాయుడు,వెన్నెలపాలెం టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ బోనింగిలో క్రీడా పోటీలు

✍ జయభేరి, పరవాడ :



రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని శనివారం ఈ.బోనింగి గ్రామపంచాయతీలో పిల్లలకు పెద్దలకు ముగ్గులు పోటీలు, కుర్చీ ఆటలు, మ్యూజిక్ చెయ్యి, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, రియా ఫౌండేషన్ చైర్మన్ ఎండి రాజు, రెండవ వార్డ్ మెంబర్ చందక కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ గోవిందరావు క్రీడా పోటీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆటలు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, ఎండి రాజ్ చేతుల మీదుగా ఆటల పోటీల్లో గెలుపొందిన వారందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలో ఈ బోనింగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పరేడ్ కి ఇండోనేషియా అధ్యక్షుడు

✍ జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 18:



ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నారు. సుబియాంటో జనవరి 25, 26 తేదీలలో భారతదేశంలో ఉంటారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవంసందర్భంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫట్టా అల్‌సిసి భారతదేశాన్ని సందర్శించారు. భారతదేశంలో జనవరి 26 సందర్భంగా ముఖ్య అతిథిని ఆహ్వానించే సంప్రదాయం 1950 నుండి ప్రారంభమైంది.ఈ సంవత్సరం ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటో భారత పర్యటన అనేక విధాలుగా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. అటువంటి పరిస్థితిలో.. భారతదేశం ముఖ్య అతిథిని ఎలా ఎంచుకుంటుంది.. సుబియాంటో భారత పర్యటనను ఎందుకు ప్రత్యేకంగా పరిగణిస్తారు అనేది ప్రతి ఒక్కరి మదిలో మెదిలే ప్రశ్న. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఎంపిక చేయడం భారత ప్రభుత్వానికి ఎంతో ప్రాముఖ్యమైన అంశం. ఇది ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో.. అంతర్జాతీయ సంబంధాల్లో కీలక పాత్ర పోషించడంలో సహాయపడుతుంది. ఈ ప్రక్రియలో ప్రధానంగా పలు అంశాలను పరిశీలిస్తారు.

- **ద్వైపాక్షిక సంబంధాలు:** ఒక దేశంతో భారతదేశానికి ఉన్న రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రక్షణ, సాంస్కృతిక సంబంధాలను పరిగణనలోకి తీసుకుంటారు.
  **ఉదాహరణకు..** ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉండడం లేదా రెండు దేశాల మధ్య సాంప్రదాయ బంధం ఉండటం.
- **గ్లోబల్ స్థితి:** అతిథి దేశం ప్రపంచ రాజకీయాల్లో లేదా ఆర్థిక వ్యవస్థలో ప్రాముఖ్యమైన దేశమై ఉంటే ఆ దేశ నాయకుడిని ఆహ్వానించడం ద్వారా భారతదేశం తమ వ్యూహాత్మక ఆవశ్యకతలను ముందుకు తీసుకెళ్తుంది.
- **ప్రధానమంత్రి, రాష్ట్రపతి చర్చలు:** ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి, రాష్ట్రపతి చర్చించిన తర్వాత అతిథి ఎంపిక జరుగుతుంది. ఇది మంత్రివర్గంలోని ఇతర సభ్యులతో కూడిన చర్చల అనంతరం నిర్ధారించబడుతుంది.
- **అంతర్జాతీయ సంబంధాల ప్రభావం:** గణతంత్ర దినోత్సవ వేడుకల నిమిత్తం ముఖ్య అతిథిని ఆహ్వానించడం ద్వారా సంబంధిత దేశంతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లేదా దక్షిణ అమెరికా వంటి ప్రాంతాలలో భారత్ దృష్టి పెట్టిన దేశాలను ఎంపిక చేస్తుంది.

**విదేశీ అతిథులకు అత్యున్నత గౌరవం**

భారతదేశానికి ముఖ్య అతిథిగా ఒక విదేశీ నాయకుడిని చేయడం అత్యున్నత గౌరవం. ఆయన అన్ని గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉంటారు. ఆయనకు 21 తుపాకీలతో సెల్యూట్ ఇవ్వబడుతుంది. ఆయనకు రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం సమర్పించారు. సాయంత్రం భారత రాష్ట్రపతి ఆయన గౌరవార్థం ప్రత్యేక స్వాగతం పలుకుతారు.ఆయన రాజ్ ఘాట్ ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. ప్రధానమంత్రి ఆయన గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అందులో ఉపరాష్ట్రపతి, విదేశాంగ మంత్రితో సహా అనేక మంది ప్రముఖులు ఆయనను కలుస్తారు.

ఈ కారణంగానే ముఖ్య అతిథికి ఇచ్చే గౌరవం అనేక విధాలుగా చాలా ప్రత్యేకమైనది. ఏ ప్రపంచ నాయకుడికీ దీన్ని ఇలా సాధించే అవకాశం రాదు. సుదీర్ఘ ప్రక్రియ తర్వాత ముఖ్య అతిథి పేరు నిర్ణయించబడుతుంది.ఇండోనేషియా అధ్యక్షుడు ఎందుకంటే .. ఇండోనేషియా దక్షిణ ఆసియాలో ఉన్న ప్రముఖ దేశం, భారతదేశానికి ప్రధాన వ్యాపార భాగస్వామి. రెండు దేశాల మధ్య సాంస్కృతిక, వ్యాపార సంబంధాలు 2,000 ఏళ్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇండోనేషియా సముద్ర మార్గాలలో అత్యంత వ్యూహాత్మకమైన స్థానం కలిగి ఉంది. రెండూ దేశాలు ఇండోపసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, వాణిజ్యం, వ్యూహాత్మక కూటములను బలోపేతం చేసుకునే దిశగా ఉన్నందున, ఈ ఆహ్వానం వ్యూహాత్మకంగా కూడా ఎంతో ప్రాముఖ్యమైనది. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఆహ్వానించడం కేవలం సాంప్రదాయ ప్రక్రియ మాత్రమే కాదు, దేశాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేసేందుకు కీలక ఉదాహరణ కూడా....



## క్యాన్సర్ పై ప్రచార భేరి

- ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ కు సిద్ధమైన సర్కారు
- దాదాపు 50 వేల మందికి పైగా అనుమానిత క్యాన్సర్ బాధితుల గుర్తింపు
- రోగులకు ప్రభుత్వాస్పత్రులలో ఉచిత చికిత్సకు ఏర్పాట్లు
- క్యాన్సర్ నివారణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ సన్నాహాలు

✍ జయభేరి, అమరావతి:

రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది.

డాక్టర్ ఎన్ టిఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 2019 20లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 202324 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు(సిహెచ్ఓ)లు, 3,944 మంది ఎఎన్ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ఎఎన్ఎం, సిహెచ్ఓలు అసాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, హిమొగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యాధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అందచేస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం VIA పరీక్షతో పాటు హెచ్ఐవి, హెచ్ సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమోథెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు. క్యాన్సర్ వ్యాధి సంపూర్ణ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కోరుతోంది.

# మూవీభేరి

## సిగ్గుగా ఉంది..

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహరాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బ్రతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.



## 'పద్మావత్' ఆఫర్‌ను తిరస్కరించా!

తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటుంది అగ్ర కథానాయిక కంగనారనౌత్. తాజాగా ఆమె ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన పేరు ప్రస్తావించకుండానే విమర్శలను ఎక్కు పెట్టింది. 'పద్మావత్' చిత్రంలో ఆయన ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పింది. పెద్ద దర్శకుల సినిమాల్లో నాయికల పాత్రలకు ఏమాత్రం ప్రాధాన్యత ఉండదని, వారికి ఓ పావుగంట మాత్రమే స్క్రీన్ టైమ్ కేటాయిస్తారని, వారి పాత్రల్ని తక్కువ చేసి చూపిస్తారని చెప్పుకొచ్చింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "పద్మావత్'లో అవకాశం వచ్చినప్పుడు స్క్రిప్ట్ మొత్తం ఇవ్వమని దర్శకుడిని అడిగా. అందుకు ఆయన నిరాకరించాడు. సినిమాలో నా పాత్ర ఏంటని అడిగితే 'అద్దం ముందు ముస్తాబవుతున్న కథానాయికను చూసి హీరో ప్రేమలో పడతాడు' అంటూ ఒక్క లైన్‌లో కథ చెప్పాడు. ఆ సినిమా చూసినప్పుడు కూడా హీరోయిన్ సినిమా మొత్తం అద్దం ముందే కూర్చొని కనిపిస్తుంది. దాంతో ఆయన చెప్పిన మాటలు నిజమే అనిపించాయి. హీరోయిన్ల విషయంలో దర్శకుల ఆలోచనా విధానం ఇలా ఉంటే ఏ దర్శకుడితో పనియాలి' అంటూ కంగనా రనౌత్ ప్రశ్నించింది. ప్రస్తుతం ఆమె మాటలు బాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## ఉగాది నుంచి 'గద్దర్' తెలంగాణ చలనచిత్ర అవార్డులు..!

ఈ ఏడాది ఉగాది పండుగ నుంచి గద్దర్ చలనచిత్ర అవార్డుల ను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కమిటీ సభ్యులు, అధికారులు
వేగంగా ఏర్పాటు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గద్దర్ అవార్డుల
కమిటీ శనివారం సమావేశం జరిగింది. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ నిబంధనలపై కమిటీ సమావేశమైంది. ఈ సంద
ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. జాతీయ
సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన
చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టా
త్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని భట్టి
సూచించారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం
అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో
సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి
సంవత్సరం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఫీచర్ సినిమాలు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు తదితర వివిధ విభాగాల కింద అవార్డులు
ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డుల్లో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయనున్నట్లు చెప్పారు. గద్దర్
అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్
హరీశ్, ఈడీ కిశోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్,
గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు పాల్గొన్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com